తెలంగాణ ఉద్యమకారుల త్యాగం మరువలేనిది



ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి వెళ్తున్న జవహర్‌నగర్ ఉద్యమకారులు

జవహర్‌నగర్: హైదరాబాద్‌లోని హరిహర కళా భవన్‌లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిన్నోజు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ ఉద్యమకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సుధాకర్‌చారి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున్న నడిపిన ఘనత తెలంగాణ ఉద్యమకారులదని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన వారికి దక్కిన గౌరవం తెలంగాణ ఉద్యమకారులకు కూడా దక్కాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మేక లలితాయాదవ్, జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్, వెంకటేష్, సిద్దులు యాదవ్, పాల్, వెంకటేష్, సోమయ్య, నర్సింహా, కృష్ణయాదవ్, ఎల్లస్వామి, రమేష్ చారి, అహ్మద్‌పాషా, నర్సింహయాదవ్, కాశీం, గణేష్, ఉపేందర్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

కీసర: విద్యుత్ వినియోగదారులు ప్రతి నెల బాధ్యతాయుతంగా సకాలంలో కరెంటు బిల్లులను చెల్లించి మెరుగైన సేవలు పొందాలని కీసర మండల విద్యుత్ ఏఈ ఎస్.మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కీసర విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ప్రతినెల గృహ, పరిశ్రమలు కలిపి విద్యుత్ బిల్లుల డిమాండ్ రూ. 4.5 కోట్లుగా ఉంటుందన్నారు. ఈ నెలలో ఇంకా రూ. కోటికి పైగా బకాయిలు వసూలు కావాల్సి ఉందన్నారు. వినియోగదారులు సిబ్బంది రాకకోసం ఎదురు చూడకుండా తమ చేతిలో ఉన్న సెల్‌ఫోన్ ద్వారా గూగుల్, ఫోన్‌పే ద్వారా సైతం బిల్లులు చెల్లించవచ్చన్నారు. ఆన్‌లైన్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

తడి, పొడి చెత్త బుట్టల పంపిణీ



మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో శుక్రవారం తడి పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు మున్సిపల్ సిబ్బంది చెత్త బుట్టలను అందజేసి వాటి వినియోగం, పారిశుద్ధ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

సందడిగా 'విశేష్ 2 కే 24'



ప్రాజెక్ట్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో శుక్రవారం విశేష్ 2 కే 24 పేరిట ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించారు. మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు తమ ఇంజినీరింగ్ పరిజ్ఞానంతో ట్రాఫిక్ విభాగం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారాలు చూపి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగిపొర్లడంతో ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలుగుతుందని నాలాలలోని అవరోధాలను గుర్తించి మురుగు ప్రవాహాన్ని క్రమబద్ధం చేసే మార్గాలను తెలియజేయాలని కోరారు. నిత్యం పలు రకాల ఒత్తిళ్లలో ఉండే తమకు విద్యార్థుల మధ్య కాస్త సమయం గడిపే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయ సాధనకు పాటు పడాలని హితవు పలికారు. బాలానగర్ శాఖ ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ కేసీ చౌదరి మాట్లాడుతూ... వినూత్న, సృజనాత్మక ఆలోచనలకు రూ. 15 లక్షల వరకు ఆర్థిక సాయం చేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఆ దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా పథకం ద్వారా స్టార్టప్‌లకు ఎల్లప్పుడు ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. అనంతరం ప్రాజెక్ట్ ఎక్స్పోలో విద్యార్థుల వినూత్న ప్రదర్శనలను సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ రామస్వామిరెడ్డి, శ్రీ చౌదరి, కోఆర్డినేటర్లు సుదర్శన్‌రెడ్డి, దీన బాబు, శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'శివారు' అభివృద్ధిపై ఫోకస్!

- నగరానికి సమాంతరంగా సౌకర్యాలు కల్పిస్తాం
- పురపాలికలు, జీపీల్లో మెరుగైన వసతులే లక్ష్యం
- అక్రమ లేఅవుట్లు, భవన నిర్మాణాలపై చర్యలు
- నిర్మాణాలకు నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాలి
- 'సాక్షి'తో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికాగుప్తా





సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా హైదరాబాద్ నగరానికి సమాంతరంగా శివారు పురపాలికలు, పంచాయతీల ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా పేర్కొన్నారు. ప్రజలకు అన్నీ వసతులను సమకూర్చటమే ధ్యేయంగా ప్రభుత్వ దిశానిర్దేశాలకు తగ్గట్టుగా అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామన్నారు. శుక్రవారం ×సాక్షి ప్రతినిధి×తో ప్రత్యేకంగా ఆమె మాట్లాడారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 13 పురపాలక సంఘాలు ఉండగా, ఇటీవల ఏడు పురపాలక సంఘాల పరిధిలోకి 28 గ్రామ పంచాయతీలు విలీనమైట్లు తెలిపారు. పురపాలక సంఘాల్లో విలీనమైన పంచాయతీలలోని ప్రజల బాగోగులతో సహా మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు తదితర విషయాలన్నింటినీ సంబంధిత కమిషనర్లు చూస్తారని పేర్కొన్నారు. విలీన పంచాయతీల్లో పని చేసిన ఉద్యోగులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను యథావిధిగా కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. వీలీన పంచాయతీలకు నియమితులైన స్పెషల్ ఆఫీసర్లు కూడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తారన్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి గతంలో నిర్ణయించిన విధంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయమై ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా నడుచుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా తెలిపారు.

◆ **వర్షాలతో గుంతలైన రోడ్లకు మరమ్మతులు**

ఇటీవల కురిసిన వర్షాలతో 13 పురపాలక సంఘాలు, 34 జీపీల పరిధిలో ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తెలిపారు. రోడ్లు, చిన్న, చిన్న గుంతలు మినహాయించి, అపారమైన నష్టమేమీ జరగలేదని పేర్కొన్నారు. స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున పట్టణాలు, పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మంచినీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామన్నారు. పల్లె, పట్టణ ప్రకృతి వనాలు ,అర్బన్ ఫారెస్టుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

◆ **అనుమతి లేని లేఅవుట్లు, భవనాలపై చర్యలు**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నీ అనుమతులు తీసుకున్నాకనే లేఅవుట్లు గానీ, భవన నిర్మాణాలు కాని చేపట్ట కూడదని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా తెలిపారు. ఏలాంటి అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు . భవన నిర్మాణాల అనుమతులను ప్రభుత్వం సులభతరం చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.

వేగవంతంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన...

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా తెలిపారు. 13 పురపాలక సంఘాల్లోని దరఖాస్తులను రెవెన్యూ, ఇరిగేషన్,పురపాలక శాఖలు సంయుక్తంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీల పరిధిలోని దరఖాస్తుల పరిశీలన హెచ్ఎండీఏ అధ్వర్యంలో కొనసాగుతుండగా నగర పరిధిలోని మున్సిపల్ సర్కిళ్లకు సంబంధించిన దరఖాస్తులను జీహెచ్ఎంసీ చూసుకుంటుందన్నారు. జిల్లా వ్యాప్తకంగా 1.73 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రాగా ప్రాథమికంగా సరైన పత్రాలసహా వివిధ కారణాలతో 20 వేలకు పైగా దరఖాస్తులకు తిరస్కారానికి గురైనట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 40 బృందాలు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు సుమారు 3 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తయిందన్నారు. డిసెంబర్ కల్లా మొత్తం దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి సరైన పత్రాలు, డాక్యుమెంట్లు అందజేయటానికి కలెక్టరేట్‌తోసహా 13 పురపాలక సంఘాల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా వివరించారు.

వ్యక్తి అదృశ్యం



గడ్డం రాజశేఖర్

మేడ్చల్‌రూరల్: డ్యూటీకి వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూడూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పూడూర్ గ్రామానికి చెందిన గడ్డం రాజశేఖర్(27) రావల్‌కోల్ పరిధిలోని ఐజీటీ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ నెల 20గా డ్యూటీ వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లిన రాజశేఖర్ సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకోలేదు. భార్య ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ ఉండడంతో చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో ఆచూకీ కోసం వెతికారు. ఫలితం లేనందున పోలీసులను ఆశ్రయించారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని వీడితేనే పర్యావరణం సేఫ్



అవగాహన కల్పిస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

ఘట్‌కేసర్: ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా వీడితేనే పర్యావరణం తద్వారా పుడమి పదికాలాలపాటు మనుగడ సాధ్యమని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. శుక్రవారం ×స్వచ్ఛత హీ సేవా– కార్యక్రమంలో భాగంగా టీ జెంక్షన్ వద్ద వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సాబేర్ అలీతో కలిసి రోడ్డును శుభ్రం చేసి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ... చెత్తను రోడ్డుపై, ఇళ్ల మధ్య, పరిసరాల్లో వేయకుండా చెత్తను తరలించే వాహనంలో వేసి స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనకు సహకరించాలని కోరారు. కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, అనురాధా, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, సునిల్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

భూదాన్ భూములను సంరక్షించాలి



గణేశ్‌నాయక్

ఘట్‌కేసర్: ఎదులాబాద్ రెవెన్యూ పరిధిలోని భూదాన్ భూములు కబ్జాకు గురయ్యాయని నంగారి భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గణేశ్ నాయక్ ఆరోపించారు. ఘట్‌కేసర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2013లో ఉమ్మడి ఏపీ భూదాన్ బోర్డు ఘనాపూర్ పంచాయతీ పరిధిలో సర్వేనంబర్లు 1077, 1078, 1082, 1083, 1084, 1086, 1087, 1088లోని 33 ఎకరాల భూమిని 14 మంది రైతులకు పంపిణీ చేసిందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ ప్లాట్లు చేసి అమాయకులకు విక్రయిస్తుందన్నారు. భూదాన్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని స్థానిక తహసీల్దార్‌ను కోరినా చర్యలు తీసుకోనందున కోర్టును ఆశ్రయిస్తానన్నారు. ఈ విషయమై తహసీల్దార్ రజినీని వివరణ కోరగా గణేశ్ ఫిర్యాదు మేరకు భూమిని పరిశీలించామని, ప్రస్తుతం అందులో మామిడి తోట, గడ్డి పెంపకం, కొంత భూమి ఖాళీగా, మరి కొంత భూమిని పవర్‌గ్రిడ్ సంస్థకు అప్పగించారన్నారు. భూసర్వే నివేదికను ఉన్నతాధికారులకు అందజేశామని అన్నారు.

ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని వినతి



వినతి పత్రాన్ని అందజేస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలో వార్డుకు రూ. 20 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు మంజూరు చేయించాలని చైర్ పర్సన్ పావనీజంగయ్య ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వజ్రేశ్‌యాదవ్‌కు శుక్రవారం వినతి అందజేశారు. నారాయణ గార్డెన్ నుంచి లక్కీవైన్స్ వరకు రోడ్డు అభివృద్ధి నిధులు మంజూరు చేయించాలని కోరారు. గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మశ్చేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్, కౌన్సిలర్లు శశికళ, మల్లేశ్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయలుయాదవ్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు నాగరాజ్‌ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సిరాజ్, ఆంజనేయులు, శశిధర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పోచారం: సబ్‌స్టేషన్‌లో మరమ్మతులతో పాటు విద్యుత్ లైన్ల విస్తరణ పనులు చేపట్టినందున పలు ప్రాంతాలకు శనివారం విద్యుత్ సరఫరాలో నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్నోజిగూడ, ఎల్ఎస్ కాలనీ, ఎల్ఐజీ, జైపురి, సత్యనగర్, సాయినగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 12 నుంచి 12:20 గంటల వరకు జోడిమెట్ల క్రాస్ రోడ్, అన్నానగర్, కాకతీయనగర్, డాక్టర్స్ కాలనీ, అరుంధతి, స్వర్ణగిరి, వైష్ణవి కాలనీ, చౌదరిగూడ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తామన్నారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు కొర్రెముల, చౌదరిగూడ, వెంకటాపూర్, మక్త, తేనుగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ వివరించారు.

జోడిమెట్లలో స్వచ్ఛత ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

పోచారం: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం జోడిమెట్ల క్రాస్ రోడ్ నుంచి నారపల్లిలోని నందనవనం వరకు స్వచ్ఛత ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. అనంతరం నందనవనంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ కొండల్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రైవేటు' విద్యార్థులకూ 'వ్యాక్సిన్'

సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ప్రైవేట్ పాఠశాలల్లో కూడా జపనీస్ ఎన్సెఫలిటిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలోనూ ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎనీమియా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. రక్తహీనత (అనీమియా) సమస్యను అధిగమించడానికి కొత్త వ్యూహాలలో భాగంగా ఈ వాక్సిన్‌ను ప్రవేశపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లా వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం.సరస్వతి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యువజనోత్సవాలు షురూ

సాక్షి, సిటీబ్యూరో: జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు–2025లను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికాగుప్తా లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాల్లో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీల నుంచి 630 విద్యార్థులు పాల్గొన్నారు. ఫోక్ డాన్స్ గ్రూప్, ఫ్లోక్ డ్యాన్స్ సోలో, లోక్ సాంగ్ గ్రూప్, ఫ్లోక్ సాంగ్స్ సోలో, పెయింటింగ్, ఎస్సే రైటింగ్, పోయెట్రీ, ఎలక్ట్రిషన్–హ్యాండీక్రాఫ్ట్స్ కాంపిటీషన్‌లలో విద్యార్థులు తమ భాగస్వామ్యాన్ని పంచుకున్నారు.ఈ ఉత్సవాల్లో బాలికలు చేసిన నృత్యాలు, డ్యాన్స్‌లు, పాడిన పాటలు చూపరులను బాగా అలరింపజేశాయి.ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు చూడ ముచ్చటగా చేసిన నృత్యాలు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులను మంత్రముగ్ధులను చేశాయి. విన్నర్ అండ్ రన్నర్స్‌గా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ముఖ్యఅతిథులు ప్రదానం చేశారు. ఫస్ట్ విన్నర్స్‌ను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి గోపాల్‌రావు వెల్లడించారు.



యువకుడి ఆత్మహత్య

మేడ్చల్‌రూరల్: ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... బీహార్ రాష్ట్రానికి చెందిన జయప్రకాశ్ కుమార్ (15), అతని సోదరుడు జీవనోపాధి కోసం 10 రోజుల క్రితం మండలంలోని రాజబొల్లారం గ్రామానికి వచ్చి స్థానికంగా ఉన్న మారినో ఫుడ్ కంపెనీలో విధుల్లో చేరి కంపెనీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. జయప్రకాశ్ కుమార్‌కు కంపెనీలో పని చేయడం నచ్చకపోవడంతో తాను కంపెనీలో పని చేయనని, ఇక్కడ పనిచేయడం ఇష్టం లేదని ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు పలుమార్లు విన్నవించాడు. వారు పట్టించుకోకపోవడంతో మనస్తాపం చెందిన జయప్రకాశ్ కుమార్ క్వార్టర్స్‌లోని తన గదిలో రాత్రి తన సోదరుడు నిద్రించిన తర్వాత ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాగా బాల కార్మికుడిని పనిలో పెట్టుకున్న కంపెనీ యాజమాన్యం, సదరు లేబర్ కాంట్రాక్ట్ పైన పోలీసులు చిల్డ్రన్ యాక్ట్, తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



జవహర్‌నగర్‌లో మేయర్ శాంతి...



ఘట్‌కేసర్‌లో చైర్‌పర్సన్ పావనీజంగయ్య...

స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్‌బాపూజీ

- వాడవాడలా బాపూజీకి నివాళి
- ఆయన పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలంటూ పిలుపు
- కొండా లక్ష్మణ్ చూపిన బాట ఆదర్శప్రాయం

మేడ్చల్: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని మేడ్చల్ మున్సిపాలిటీ, వివిధ గ్రామాల్లో నేతలు నిర్వహించారు. మున్సిపాలిటీలో, ప్రభుత్వ కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటాలకు నేతలు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో...

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు, అధికారులు మున్సిపల్ కార్యాలయంలో బాపుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాలరాజ్, హేమంత్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటీ ఈఈ దుర్గాప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో...

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. చైర్ పర్సన్ పావనీజంగయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ సాబేర్ అలీ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేశారు. కౌన్సిలర్లు ఆంజనేయులుగౌడ్, అనురాధా, శశికళ, కోఆప్షన్ సభ్యుడు షౌకత్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, మేనేజర్ వెంకట్ రెడ్డి, సిరాజ్, రాందాసు పాల్గొన్నారు.

నాగారం, దమ్మాయిగూడ పురపాలక సంఘాల పరిధిలో...

కీసర: స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నాగారం, దమ్మాయిగూడ పురపాలక సంఘాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్లు కౌకుట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ రాజేంద్రకుమార్, నాగమణి, వైస్ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, బండారి మల్లేష్‌యాదవ్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, అనంతరెడ్డి, సబిత ఆంజనేయులుగౌడ్, వెంకటేష్, సురేఖ, వెంకటేష్, గోగుల సరిత, శ్రీహరిగౌడ్, రమేష్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో...

జవహర్‌నగర్: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌వో ప్రభాకర్ యాదవ్, కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, శారదామనోధర్‌రెడ్డి, పల్లపు రవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్ మున్సిపాలిటీలో నివాళులర్పిస్తున్న చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి ...



గుండ్లపోచంపల్లిలో చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి...



నాగారం మున్సిపాలిటీలో...

8 నిమిషాల్లో చోరీ.. 8 మంది నిందితుల అరెస్టు!

రూ. 84 లక్షలు రికవరీ చేసిన పోలీసులు

పోచారం: పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్తలో ఆదివారం జరిగిన దొంగతనంకు పాల్పడిన నిందితులను పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ బి.రాజు సమాచారం... మక్తాలో నివసిస్తున్న నాగభూషణం ఇంట్లో దొంగతనం జరిగినప్పుడు సేకరించిన ఆధారాలతో నేరస్తులను పట్టుకున్నారు. నాగభూషణం వద్ద గత 10 ఏళ్లుగా బి.రవి, శేఖర్ పనిచేస్తున్నారు. వీరు ఏడుగురి నుంచి రూ. 85 లక్షల నగదును భూమి కొనుగోలు విషయంలో తెచ్చి ఇంట్లో పెట్టారు. ఈ విషయం పోచారంలోని అన్నానగర్‌కు చెందిన రవి స్నేహితుడు ఠాకూర్ పవన్ కల్యాణ్ సింగ్ తెలిసింది. ఎలాగైనా డబ్బు దొంగిలించాలని జవహర్‌నగర్‌లోని బాలాజీనగర్‌కు చెందిన పాత నేరస్థులతో ప్రణాళిక వేశాడు. దొంగతనానికి ముందు రోజు నాగభూగణం దినచర్యను పరిశీలించారు. ఆదివారం తెల్లవారు ఝామున నాగభూషణం తలుపు గొళ్లెం పెట్టి పాలు తీసుకురావడానికి నారపల్లికి వెళ్లాడు. ఇదే అదునుగా కేవలం 8 నిమిషాల వ్యవధిలోనే నగదు సంచిని దొంగిలించి ఆటోలో తీసుకెళ్లారు. దొంగిలించిన సొమ్ము నుంచి రూ. 20 వేలు ఆటో వ్యక్తికి ఇచ్చి పంపించేశారు. మరో రూ. 30 లక్షలు పవన్, ఆర్బాన్, జాహిద్ తీసుకొని గోవా వెళ్లేందుకు సిద్ధమవుతుండగా పోలీసులు వీరిని జవహర్‌నగర్‌లోని బాలాజీనగర్‌లోనే పట్టుకున్నారు. ఆటో వ్యక్తిని బీబీనగర్‌లోను, మరో ఐదుగురిని జవహర్‌నగర్ వికలాంగుల కాలనీలో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఐదుగురి వద్ద రూ. 54 లక్షల నగదు దొరికింది. నిందితులు పవన్ కల్యాణ్, మహ్మద్ ఇమ్రాన్ అహ్మద్, గాజపాక పులిబాబు, వర నవీన్ కుమార్, ఇరజల దినకర్, గండికోట సాయి తరుణ్, మహ్మద్ జాహీద్, మహంకాళ మహేష్‌లను రిమాండ్‌కు తరలించారు. ఫయాజ్ ఇంకా దొరకలేదు.